



www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

శుక్రవారం | 28 | ఆగస్టు | 2026 | పేజీలు: 08


## సందేహాలను నివృత్తి చేసుకోవాలి

**ఓటర్ సవరణపై గ్రామ సభల్లో నివృత్తి చేసుకోవాలి**

**శామీర్ పేట గ్రామ సభ**



**మేడ్చల్, అక్షిత ప్రతినిధి :** ఓటర్లు తమ ఓటరు వివరాలను పరిశీలించి ఏవైనా తప్పులు, అభ్యంతరాలు ఉన్నట్ల యితే గ్రామ సభలలో సంబంధిత అధి కారుల దృష్టికి తీసుకురావాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు. శామీర్ పేట్ మండల కేంద్రంలో గురువారం సర్ పై నిర్వహించిన గ్రామ సభకు కలెక్టర్ హాజరయ్యారు. గ్రామ సభను పూర్తి పారదర్శకతతో, నిబంధనల ప్రకారం నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. ఓటరు సవరణపై ఏలాంటి సందేహాలు ఉన్న గ్రామ సభలలో నివృత్తి చేసుకోవాలన్నారు. 2002లో ఓటరు జాబితాలో ఉన్న వివరాలు, ప్రస్తుతం ఉన్న జాబితాలో వివరాలు సరిచూడడం జరిగింది. మీరు ..మిగతా 2లో

## దర్గాగా కబ్జా

**ప్రభుత్వ స్థలంపై కన్నేసిన కబ్జాదారులు**

**ప్రజా ప్రయోజనాలకు కేటాయించిన స్థలాలను దర్గాగా షెడ్ల నిర్మాణాలు**

**అక్రమ నిర్మాణాలు తొలగించాలని సిఎంసీ కమిషనర్‌కు మహిళల ఫిర్యాదు**





**కుత్బుల్లాపూర్,అక్షిత ప్రతినిధి:** ప్రజా ప్రయోజనాలకు కేటాయించిన స్థలాలను దర్గాగా షెడ్లు నిర్మాణాలు చేపడు తున్నారు. ప్రభుత్వ స్థలం భూ కబ్జా దారులు, అక్రమ నిర్మాణాలు చేపట్టి రాబందుల్లా పంచుకు తింటున్నారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సైబరాబాద్ కార్పొరేషన్ కుత్బుల్లాపూర్ జూన్ దుండి గల్ సర్కిల్ పరిధి బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో ..మిగతా 2లో





## కుల మొకటి సర్టిఫికెట్ మరొటి

**ఎస్టీ సర్టిఫికెట్ ఇచ్చింది ఎవరు? పరిశీలించింది ఎవరు?**

**దుమ్ముగూడెం తహసీల్దార్ కార్యాలయంపై ప్రశ్నల వర్షం**

**2025లో 'కోయ'గా ధృవీకరణ.. ఇప్పుడు రద్దు చేశామంటే సరిపోతుందా?**



**భద్రాద్రి కొత్తగూడెం/ అక్షిత బ్యూరో :** కులమొకటి... సర్టిఫికెట్ మరోటి. ఎస్సీ కులానికి చెందిన వ్యక్తి ఎస్టీ కులానికి చెందిన వ్యక్తిగా కులధృవీకరణ సర్టిఫికెట్ పొందిన సంఘటన చోటు చేసుకుంది. దరఖాస్తు చేసిన వ్యక్తి విషయమై రెవిన్యూ అధికారులు విచారించకుండానే ధ్రువీకరించారా? అధికారులు మామూళ్ల మత్తులో సర్టిఫికెట్ జారీ చేశారా? అన్నది మీమాంస. ఒక వ్యక్తి ఎస్టీనా? కాదా? అన్నది కేవలం ఒక కాగితంపై రాసిన పదంతో ..మిగతా 2లో

## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

**జిల్లా కలెక్టర్ కె.హరిత**



**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:** ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్ లో గల ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ..మిగతా 2లో

## ఉచిత శిక్షణతో యువతకు ఉపాధి

**నిరుద్యోగ యువతకు అండగా ఉంటా**

**దేవరకద్ర ఎమ్మెల్యే జియంఆర్**



**దేవరకద్ర, అక్షిత న్యూస్:** దేవరకద్ర నియోజ కవర్గం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో జియంఆర్ సేవా సమితి ఆధ్వర్యంలో ఎస్సై, కాని స్టేబుల్, గ్రూప్స్ తదితర ప్రభుత్వ ఉద్యోగాలకు పోటీ పడుతున్న యువతీ ..మిగతా 2లో

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY

## సందేహాలను నివృత్తి చేసుకోవాలి

**మొదటి పేజీ తరువాయి...**

ఇచ్చిన ఎన్యూమరేషన్ ఫారాలలో 2002 నాటి వివరాలు లేకపోయినట్లయిన, చిన్న చిన్న సవరణలు, ఉన్నట్లుతే వారి డాక్యుమెంట్స్ వెరిఫై చేసుకొని సవరణ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్స్ బిఎల్ఓలు వచ్చి నోటీస్ ఇస్తారన్నారు. ఓటరుకు సంబంధించిన డాక్యుమెంట్స్ ఇవ్వగలిగితే మీ పేరు ఫైనల్ జాబితాలో ఉంటుందని, ప్రతి ఒక ఓటరు బిఎల్ ఓలతో సహాకరించాలని కలెక్టర్ సూచించారు. ఓటరు సవరణ జాబితాకు సంబంధించి 11 డాక్యుమెంట్స్ ఏవైతే ఉన్నాయో, మీ దగ్గర ఏది అందుబాటులో ఉందని చూసుకొని ఆ డాక్యుమెంట్స్ బిఎల్ఓకు ఇస్తే తప్పకుండా ఫైనల్ పబ్లికేషన్ చేసేటప్పుడు. మీ పేరు, మీ కుటుంబ సభ్యులు వారందరి పేర్లు కూడా వస్తాయన్నారు. ఓటరు సవరణ పై ఏవైనా సందేహాలు ఉంటే అడగమని కలెక్టర్ కోరగా, కొంతమంది ఓటరు జాబితాలో ప్రస్తుత ఫోటో అప్ డేట్ కావడం లేదని తెలుపగా, కలెక్టర్ స్పందిస్తూ ఫైనల్ లిస్టులో ఫోటో సవరింపులు జరుగుతాయని తెలిపారు. కొత్తగా ఓటు నమోదు చేసుకునే వారు ఫార్మ్ 6, చనిపోయిన వాళ్లకు సంబంధించినది ఫార్మ్ 7, మీకు ఎటువంటి సవరణలు చేయాలన్నా అంటే పేరు, ఫోన్ నంబర్, అడ్రస్ వంటి ఎలాంటి సవరణలు ఉన్న ఫార్మ్ 8 లో చేసుకోవాలన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని సూచించారు. అనంతరం ప్రక్కనే ఉన్న అంగన వాడీ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ కేంద్రంలో ఎంత మంది పిల్లలు ఉన్నారని, వారికి సరైన పౌష్టికాహారం అందుతుందా అని కలెక్టర్ అంగన్ వాడీ టీచరును అడిగి తెలుసుకున్నారు. పిల్లలు హైట్ కు తగిన వెయిట్ ఉండేలా వారికి ఆహారం అందించాలని సూచించారు. బరువు తగ్గకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చిన్నారులతో కలెక్టర్ ముచ్చటించి ఆనందించారు. ఈ కార్యక్రమంలో కీసర ఆర్డిఓ వెంకట్ రెడ్డి, శామీర్ పేట్ తహసిల్దార్ శ్రీనివాస్, స్థానిక నాయకులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజలు, పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి



**మొదటి పేజీ తరువాయి...**

ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఏకరూప దుస్తులు, బూట్లు, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, దుప్పట్ల పంపిణీ కార్యక్రమానికి హాజరై విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని తెలిపారు. విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, అన్ని మౌలిక వసతులు కల్పిస్తుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని చదువులు రాణించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని తెలిపారు. తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పాఠశాలకు గైర్హాజరు అవుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి క్రమం తప్పకుండా విద్యార్థులు పాఠశాలకు వచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. ఇంగ్లీష్ గణితం సైన్స్ సబ్జెక్టులలో విద్యార్థులు పట్టు సాధించేలా ప్రయోగాత్మకంగా బోధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి అంబాజీ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, జి.సి.డి.ఓ. శకుంతల, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కులమొకటి సర్టిఫికెట్ మరొకటి

**మొదటి పేజీ తరువాయి...**

తేలిపోతుందా? టీసీలో ఎస్టీ అని ఉంటే అదే తుది ఆధారమా? ఆ టీసీకి ఆధారం ఏమిటో పరిశీలించాల్సిన బాధ్యత అధికారులకు లేదా?

ఒకసారి ఎస్టీగా కమ్యూనిటీ సర్టిఫికెట్ జారీ చేసి... తర్వాత అది తప్పని తేలితే కేవలం రద్దు చేయడంతో అధికారుల బాధ్యత ముగిసిపోతుందా? దుమ్ముగూడెం తహసీల్దార్ కార్యాలయంలో వెలుగు చూసిన ఓ కుల ధృవీకరణ వ్యవహారం ఇప్పుడు ఇలాంటి అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది.

**ఇదిగో.. అధికారిక ధృవపత్రమే!**

ఈ వ్యవహారానికి సంబంధించిన పత్రాల్లో అత్యంత కీలకమైనది తెలంగాణ ప్రభుత్వ రెవెన్యూ శాఖకు చెందిన కమ్యూనిటీ సర్టిఫికెట్ 14 ఏప్రిల్ 2025 తేదీతో ఉన్న ఆ సర్టిఫికెట్‌లో సంబంధిత వ్యక్తిని "కోయ-18 (ఎస్టీ)" కమ్యూనిటీకి చెందిన వ్యక్తిగా స్పష్టంగా పేర్కొన్నారు. సర్టిఫికెట్‌లో దుమ్ము గూడెం మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వివరాలు ఉన్నాయి. అంతేకాదు... ధృవీకరించిన వారు ఎం. అశోక్ కుమార్, తహసీల్దార్, దుమ్ముగూడెం అని కూడా స్పష్టంగా నమోదై ఉంది. అంటే...ఎస్టీ సర్టిఫికెట్ ఎవరో బయట వ్యక్తి ఇచ్చిన పత్రం కాదు. రెవెన్యూ శాఖ పేరుతోనే జారీ అయింది.!

**అధికారిక ధ్రువపత్రంగానే నమోదైంది**

అయితే ఇప్పుడు ఆ సర్టిఫికెట్‌ను రద్దు చేసినట్లయితే అసలు ప్రశ్న అక్కడి నుంచే మొదలవుతుంది. 2025 ఏప్రిల్‌లో ఎస్టీ అని నిర్ధారించడానికి ఏ ఆధారాలు సరిపోయాయి?

**ఆ ఆధారాలు ఇప్పుడు ఎందుకు సరిపోవడం లేదు?**

**అప్పుడు చేసిన విచారణ నివేదిక ఏమైంది?**

**లిటీసీలో ' ఎస్టీ (కోయ)'.. దాని ఆధారం ఏమిటి?**

మరో ఆధారం ఇంటర్మీడియట్ ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్.అందులోని సంబంధిత కాలమ్‌లో లిలి" ఎస్టీ (కోయ)"గా నమోదు చేసినట్లు పత్రంలో కనిపిస్తోంది. విద్యార్థి పేరు, తల్లిదండ్రి పేరు, కళాశాల వివరాలతో పాటు ఎస్టీ కేటగిరీగా నమోదు చేసిన అంశం కూడా ఉంది.

అయితే ఇక్కడే మరో కీలక ప్రశ్న పాఠశాల లేదా జూనియర్ కళాశాల యాజమాన్యం ఏ ఆధారం ఆధారంగా ' ఎస్టీ( కోయ)' అని నమోదు చేసింది? కేవలం ఎవరో చెప్పిన సమాచారంతోనా? పాత పాఠశాల రికార్డుల ఆధారంగానా? కుటుంబ సభ్యుల కుల ధ్రువీకరణ పత్రాల ఆధారంగానా? లేక రెవెన్యూ శాఖ నుంచి వచ్చిన ధ్రువీకరణ ఆధారంగానా? ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సింది సంబంధిత విద్యాసంస్థ రికార్డులే.

**టీసీ చూపిస్తే సరిపోతుందా?**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారిక వెబ్‌సైట్‌లో కుల ధ్రువీకరణ ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్ కోసం కుటుంబ సభ్యుల కుల ధ్రువీకరణ, ఎస్ ఎసీ మార్కుల మెమో లేదా జనన ధ్రువీకరణ/టీసీ, ఒకటి నుంచి పదోవ తరగతి అధ్యయన ధ్రువపత్రాలు తదితర పత్రాలను అవసరమైన ఆధారాలుగా పేర్కొంది.అలాగే తెలంగాణ మీ-సేవా అధికారిక మార్గదర్శకాల్లో కొన్ని సేవలకు పత్రాల పరిశీలన, క్షేత్రస్థాయి విచారణ అవసరమయ్యే ప్రక్రియ ఉందని స్పష్టం చేసింది.

**అయితే ఈ కేసులో**

కుటుంబ వంశావళి పరిశీలించారా? పూర్వీకుల కుల రికార్డులు చూశారా? పాత రెవెన్యూ రికార్డులు పరిశీలించారా? పాఠశాల రికార్డులను క్రాస్ వెరిఫికేషన్ చేశారా? స్థల పరిశీలన లేదా విచారణ జరిగిందా? చారణ చేసిన అధికారి ఎవరు? ఆ నివేదిక ఎక్కడుంది?

**ఇవన్నీ ప్రజలకు తెలియాల్సిన విషయాలే**

"ఇచ్చాం.. అయిపోయింది.. ఇప్పుడు రద్దు చేశాం" అంటే? ఈ వ్యవహారంపై వివరణ కోరినప్పుడు "ఇప్పటికే కొన్ని పత్రికలకు వివరణ ఇచ్చాం... ఇప్పుడు మీకు ఇవ్వం... అయిపోయిన విషయం గురించి ఎందుకు అడుగుతున్నారు... సర్టిఫికెట్ రద్దు చేశాం కదా... ఇంతటితో వదిలేయండి" అన్న ధోరణిలో తహసీల్దార్ సమాధానం ఇచ్చినట్లు పాత్రికేయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ప్రజా ప్రయోజనానికి సంబంధించిన ప్రభుత్వ ధ్రువపత్రంపై ప్రశ్న అడగడం తప్పా?

**సర్టిఫికెట్ రద్దు చేశామని చెప్పడం ఒక్కటే సమాధానమా?**

అసలు సర్టిఫికెట్ జారీ చేసినప్పుడు తప్పు జరిగిందా? తప్పు జరిగితే ఎవరి స్థాయిలో జరిగింది? తప్పుడు సమాచారం ఇచ్చారా? తప్పుడు పత్రాలు సమర్పించారా? లేక అధికారుల పరిశీలనలో లోపమా? ఇవి తేలకుండా కేవలం "రద్దు చేశాం" అంటే అసలు వ్యవహారం ముగిసినట్టేనా? తప్పుడు పత్రాలు ఉంటే తదుపరి చర్యలేంటి? ఒకవేళ విచారణలో సంబంధిత వ్యక్తి తప్పుడు పత్రాలు సమర్పించి సర్టిఫికెట్ పొందినట్లు తేలితే, ఆ పత్రాల మూలాన్ని గుర్తించాల్సిన అవసరం ఉంది.

**ఎవరు ఇచ్చారు?**

ఎక్కడి నుంచి వచ్చాయి? విద్యాసంస్థ రికార్డుల్లోకి ఎలా చేరాయి? రెవెన్యూ శాఖకు ఎలా చేరాయి?అన్నది కూడా విచారణలో భాగం కావాలి. అదే సమయంలో సర్టిఫికెట్ జారీ ప్రక్రియలో అధికారుల నిర్లక్ష్యం లేదా తప్పిదం ఉన్నట్లు తేలితే, అధికారుల బాధ్యతపైనా శాఖాపరమైన విచారణ జరగాల్సిందేనా? అన్నది ఉన్నతాధికారులు నిర్ణయించాల్సిన అంశం.

**ఎస్టీ సర్టిఫికెట్ రద్దు చేసి ఫైల్ మూసేయడం సులువే**

కానీ ఆ సర్టిఫికెట్ జారీ వెనుక ఉన్న అసలు కథను వెలికి తీయడమే అసలు విచారణ! కలెక్టర్ సాబ్ జర ఒకసారి దుమ్ముగూడెం మండలం కార్యాలయంలో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రజలు , మేధావులు, గిరిజన సంఘ నాయకులు కోరుతున్నారు . కలెక్టర్ ఈ విషయంపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో ? వేచి చూడాలి?

## దర్జాగా కబ్జా

**మొదటి పేజీ తరువాయి...**



సర్వే నెంబర్ 576,578 ల లో జనా నివాసాల మధ్య ప్రభుత్వ స్థలం ఖాళీగా ఉంది. ఇందిరమ్మ కాలనీవాసులు ఈ స్థలాన్ని గతంలో తమ వాహనాల పార్కింగ్ కోసం, మరియు మహిళలకు బతుకమ్మ ఘాటుగా ఏర్పాటు చేసుకున్నారు. ఈ స్థలంపై కన్నేసిన కొంతమంది స్థానిక రాజకీయ పార్టీల నాయకులు అండతో కబ్జాలకు శ్రీకారం చుట్టారు. 60 గజాలు 80 గజాలు వరకు షెడ్లు వేసి కబ్జాలు చేస్తున్న దుండిగల్ రెవెన్యూ అధికారులు అటువైపు కన్నెత్తి అయినా చూడటం లేదని స్థానిక మహిళలు మండిపడుతున్నారు.ప్రభుత్వ స్థలాలను కాపాడాల్సిన రెవెన్యూ ఉద్యోగులు కబ్జాలను అడ్డుకోకుండా ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా రెవెన్యూ ఉన్నతాధికారులు బౌరంపేట్ ఇంద్రమ్మ కాలనీలో ప్రభుత్వ స్థలం లో వెలసిన అక్రమ షెడ్లను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

**సీఎం సి కమిషనర్ మహిళల ఫిర్యాదు**

బౌరంపేట ఇంద్రమ్మ కాలనీలో అనుమతులు లేకుండా ప్రభుత్వ స్థలంలో వెలసిన అక్రమ షెడ్లను తొలగించాలని స్థానిక మహిళలు సీఎంసీ కమిషనర్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశామని తెలిపారు. బతుకమ్మ ఘాటును కబ్జాల మయంగా మార్చిన భూ బకాసురులను గుర్తించి ల్యాండ్ గ్రాఫింగ్ కేసులు నమోదు చేయాలని మహిళలు కోరారు. రెవిన్యూ అధికారులు, సిఎంసి మున్సిపల్ అధికారులు వెంటనే చర్యలు తీసుకోకపోతే మండలం మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేపడతామని మహిళలు హెచ్చరిస్తున్నారు..

**దుండిగల్ సర్కిల్ కమిషనర్ డా,వెంకట మాణికరన్ మీడియా వివరణ కోరగా..**

బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో అనుమతులు లేకుండా ప్రభుత్వ స్థలంలో వెలసిన అక్రమ షెడ్లను ప్రజా ప్రయోజనాలకు కేటాయించిన స్థలాలను కబ్జాలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు త్వరలోనే తొలగిస్తామని అన్నారు.

## ఉచిత శిక్షణతో యువతకు ఉపాధి

**మొదటి పేజీ తరువాయి...**

యువకుల కోసం నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ శిబిరాన్ని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ.. సమాజానికి సేవ చేయాలనే లక్ష్యంతో 2015లో జియంఆర్ సేవా సమితిని స్థాపించామని తెలిపారు.నిరుద్యోగ యువతకు అండగా నిలిచి, వారికి ప్రభుత్వ ఉద్యోగాల సాధనలో అవసరమైన మార్గదర్శకత్వం, శిక్షణ అందించాలనే ఉద్దేశంతో ఉచిత కోచింగ్ సెంటర్‌ను ప్రారంభించామని పేర్కొన్నారు. ప్రస్తుతం అనేక మంది యువతీ యువకులు ఉద్యోగ అవకాశాల కోసం ఎంతో కష్టపడి సిద్ధమవుతున్నారని, అయితే ఆర్థిక ఇబ్బందుల కారణంగా హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లి కోచింగ్ తీసుకోవడం ప్రతి ఒక్కరికీ సాధ్యం కాదన్నారు. అలాంటి నిరుద్యోగ యువతకు మన ప్రాంతంలోనే నాణ్యమైన శిక్షణ అందించాలనే ఉద్దేశంతో మన నియోజకవర్గంలో కొత్తకోట మరియు దేవరకద్రలో ఈ ఉచిత కోచింగ్ సెంటర్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న యువతకు అవసరమైన స్టడీ మెటీరియల్, నిపుణుల మార్గదర్శకత్వం, వివిధ పోటీ పరీక్షలకు సంబంధించి ఎంతో నైపుణ్యం కలిగిన ట్రైనర్స్ ద్వారా ఉచితంగా శిక్షణ అందిస్తున్నామన్నారు. యువత తమలో ఉన్న ప్రతిభను గుర్తించి, లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి చదివితే ప్రభుత్వ ఉద్యోగాలను సాధించవచ్చని ఎమ్మెల్యే అన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా వెనుకబడకుండా వారికి అండగా నిలవడమే జీఎంఆర్ సేవా సమితి ప్రధాన లక్ష్యమని తెలిపారు. నిరుద్యోగ యువతకు మరిన్ని అవకాశాలు కల్పించేందుకు భవిష్యత్తులో కూడా ఇటువంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని, యువత తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకునేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే జిఎంఆర్ గారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శిక్షణ శిబిరం కు చెందిన నిపుణులు, ట్రైనర్స్, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, యువతి, యువకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తదనంతరం శ్రీ.శ్రీ.శ్రీ రాఘవేంద్ర స్వామి దేవాలయంలో స్వామి వారిని దర్శించుకున్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలి

### ప్రత్యేక సమగ్ర ఓటరు సర్వే పై వార్డు సభను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




వరంగల్, అక్షిత బ్యూరో: ఖిలా వరంగల్ చింతల్ ప్రాంతంలోని మున్సిపల్ కమిటీ హాలులో ప్రత్యేక ఓటరు సమగ్ర సర్వే పై నిర్వహించిన వార్డు సభను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు.

ఈ సందర్భంగా వార్డు సభలో చేపడుతున్న సర్ ప్రక్రియ, ఓటర్లకు కల్పిస్తున్న అవగాహన, ఓటరు జాబితాలో పేర్ల పరిశీలన, అభ్యంతరాలు, సవరణలకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ప్రజలు తమ ఓటరు వివరాలను పరిశీలించుకుని, ఏవైనా తప్పులు ఉంటే నిర్ణీత ఫాంల ద్వారా సవరణలు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

ఎస్ ,ఐ,ఆర్ ప్రక్రియపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ వార్డు సభ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట ఖిలా వరంగల్లు తహసిల్దార్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలి

### బీజేవైఎం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



గద్వాల / అక్షిత న్యూస్: పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గద్వాల పట్టణంలోని పాత బస్టాండ్ వైఎస్సార్ చౌక్ వద్ద బీజేవైఎం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బాబుల్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులు విడుదల కాక కళాశాలలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రపంచ ప్రఖ్యాత విద్యాసంస్థలను రాష్ట్రానికి తీసుకువస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. విద్యా వ్యవస్థను పాతాళానికి తొక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఎన్నికల ముందు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ రెండు లక్షల ఉద్యోగాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపు, రూ.5 లక్షల విద్యా భరోసా కార్డులు, నెలకు రూ.4 వేల నిరుద్యోగ భృతి వంటి అనేక హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థులు, యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. గత ఐదేళ్లుగా ప్రభుత్వాలు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో దాదాపు రూ.15 వేల కోట్ల మేర బకాయిలు పేరుకుపోయాయని తెలిపారు. ఫీజు రీయింబర్స్ మెంట్‌పై ఆధారపడి ఉన్నత విద్యను అభ్యసిస్తున్న సుమారు 40 లక్షల మంది విద్యార్థుల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. వీరిలో అధిక శాతం మంది దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారేనని పేర్కొన్నారు. ఫీజు బకాయిలు అందక కళాశాలల యాజమాన్యాలు అధ్యాపకులు, సిబ్బందికి జీతాలు సకాలంలో చెల్లించలేకపోతున్నాయని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బండల వెంకట రాములు, బీజేపీ సీనియర్ నాయకులు మిర్జాపురం వెంకటేశ్వర రెడ్డి, రజక నరసింహ, పరమేశ్వర రెడ్డి, కౌన్సిలర్ చంద్రశేఖర్, బీజేవైఎం నాయకులు పాండు, సాయి, పవన్, మోహన్ రెడ్డి, శివ, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# గట్టు మండలంలో గుప్త నిధుల కలకలం!

### అర్ధరాత్రి క్షుద్ర పూజలు.. గుట్టపై తవ్వకాలు!

### మూడు నెలల్లో మూడు చోట్ల తవ్వకాలు జరిగినట్లు స్థానికుల ఆరోపణ



గద్వాల / అక్షిత న్యూస్: జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల కేంద్రంలో గుప్త నిధుల కోసం అర్ధరాత్రి వేళల్లో రహస్యంగా తవ్వకాలు చేపట్టిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఉన్నత పాఠశాల వెనుక ఉన్న గుట్టపై గుర్తుతెలియని వ్యక్తులు క్షుద్ర పూజలు నిర్వహించి, గుప్త నిధుల కోసం తవ్వకాలు చేపట్టినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

స్థానికుల కథనం ప్రకారం, గడిచిన మూడు నెలల వ్యవధిలో గ్రామంలోని వేర్వేరు ప్రాంతాల్లో గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిగినట్లు తెలుస్తోంది. అర్ధరాత్రి వేళల్లో రహస్యంగా ఈ తవ్వకాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వరుసగా జరుగుతున్న ఈ ఘటనలపై అధికారులు స్పందించి, తవ్వకాలకు పాల్పడుతున్న వ్యక్తులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. గుప్త నిధుల పేరుతో జరుగుతున్న ఈ తవ్వకాల వెనుక ఎవరున్నారు? సంబంధిత అధికారుల నిఘా ఎందుకు కొరవడింది? అనే ప్రశ్నలు ప్రస్తుతం గట్టు మండలంలో చర్చనీయాంశంగా మారాయి.

## పోలీసులకు రాఖీలు కట్టిన స్కూల్ విద్యార్థులు



చౌటుప్పల్/ అక్షిత న్యూస్: శుక్రవారం రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకొని చౌటుప్పల్‌లోని మల్లికార్జున స్కూల్ విద్యార్థులు గురువారం చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి చౌటుప్పల్ సీఐ జి. మన్మథ కుమార్, ఎస్ఐలు కే. యాదగిరి, అజయ్ భార్గవ్, పోలీస్ స్టేషన్ సిబ్బందికి రాఖీలు కట్టి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజ రక్షణ కోసం రక్షణ కల్పించే పోలీసులపై గౌరవ సూచకంగా చిన్నారులు రాఖీలు కట్టి తమ ఆప్యాయతను చాటుకున్నారు. విద్యార్థులకు రాఖీ పండుగ ప్రాముఖ్యతను వివరించి, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సీఐ మన్మథ కుమార్ ఆకాంక్షించారు.

## సమస్యలు సాధించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తాము

### జిల్లా కేంద్రంలో జరిగిన ధర్నాలో గళమెత్తిన సత్తుపల్లి విశ్రాంత ఉద్యోగులు



సత్తుపల్లి, అక్షిత న్యూస్: సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలు సాధించడం కోసం జిల్లా కేంద్రం ఖమ్మంలో గురువారం జేఏసి ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సత్తుపల్లి యూనిట్ నాయకులు పాల్గొని తమ గళం వినిపించారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కారం చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీన వైఖరి అవలంబించడం పట్ల సంఘ నాయకులు తమ నిరసన వ్యక్తం చేశారు. ఆరు డిఏలు పెండింగ్‌లో ఉన్నాయి. పీఆర్సీ నివేదిక తయారయి మూడు సంవత్సరాలు గడచినా ఇంకా నివేదికను కమిటీ ప్రభుత్వానికి అందచేయలేదు. హెల్త్ కార్డుల విషయంలో నిబంధనలు మారుస్తూ ఉద్యోగులు,విశ్రాంత ఉద్యోగులను ఆందోళనకు గురిచేస్తున్నారు. విశ్రాంత ఉద్యోగులు తమపై ఆధారపడిన తల్లిదండ్రులకు వైద్య సదుపాయం నిరాకరించడం దారుణం. సమస్యల పరిష్కారం కోసం మూడేళ్ళు వేచి చూసాము. ఇక ఆగే ప్రసక్తి లేదు. దశల వారి ఉద్యమానికి సిద్దంగా ఉన్నామని సత్తుపల్లి యూనిట్ నాయకులు తమ నిర్ణయాన్ని స్పష్టం చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో సత్తుపల్లి యూనిట్ నాయకులు కేశవరెడ్డి, ఏ.యస్. ప్రకాశరావు, డి.కృష్ణయ్య,సాంబశివరెడ్డి,సుందరరావు,యోగానంద్,ప్రభుదాసు, జి.కృష్ణయ్య,బూరుగుదాసు,రత్తయ్య,బాలశౌరి,సత్యనారాయణ రెడ్డి,గౌడెల్లివెంకటేశ్వరరావు,లక్ష్మినారాయణ,మధుసూదన రాజు, ప్రసాద్,రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ నాయకుల జన్మదిన వేడుకలు



కాశీబుగ్గ , అక్షిత న్యూస్ : నగరంలోని కాశీబుగ్గ 20 వ డివిజన్ మలిదశ తెలంగాణ ఉద్యమ నాయకులు బొలిశెట్టి అశోక్, ఎండి చాంద్ పాషా పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. పుట్టినరోజు వేడుకలు తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర చైర్మన్ గుడిమల్ల రవికుమార్ అడ్వకేట్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ నాయకులు బొలిశెట్టి అశోక్ , ఎండి చాంద్ పాషా పుట్టినరోజు వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర అడహక్ కమిటీ నాయకులు రాంపెల్లి శ్రీనివాసాచారి, ఎర్రం మనోహర్ రావు, చెన్నూరి నటరాజ్ , మేకల కృష్ణ , ముగుసాల దేవేందర్ రెడ్డి , అంజుమ్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల అభ్యున్నతి ప్రభుత్వ ధ్యేయం

## ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ



**నాగర్ కర్నూల్ ,అక్షిత ప్రతినిధి:** పేద ప్రజల అభ్యున్నతి ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నారాయణ గౌడ్ అన్నారు గురువారం లింగాల మండల పరిధిలోని సురాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ శేఖర్ నాయక్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొని స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నారాయణ గౌడ్, మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డులు పంపిణీ చేయడం చాలా సంతోషకరమని అన్నారు. అదే కాకుండా ఉచిత విద్యుత్తు, 500 గ్యాస్ సిలిండర్, రెండు లక్షల రుణమాఫీ, ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు, మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం, ఇవే కాకుండా రాబోయే రోజుల్లో ఎన్నికలు ఇచ్చిన హామీ ప్రకారం అన్ని రకాల పెన్షన్స్ పెంచడం, పెన్షన్ రాని వారికి మంజూరు చేయడం, తదితర పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజలను ఆదుకుంటున్నారని వారు కొనియాడారు. అనంతరం స్మార్ట్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శేఖర్, ఉప సర్పంచ్ సబెరా బేగం. రెవిన్యూ ఇన్స్పెక్టర్ అనిల్, జూనియర్ అసిస్టెంట్ రోహిణి, పంచాయతీ కార్యదర్శి లలిత, మాజీ సర్పంచ్ రాజశేఖర్ రావు, అంగన్వాడీ టీచర్లు మహమ్మద్ బి, యశోద, వార్డు సభ్యులు మల్లేష్, చందు నాయక్. తదితరులు పాల్గొన్నారు.

# గుడిపల్లిలో ఘనంగా వనమహోత్సవం



**గుడిపల్లి, అక్షత ప్రతినిధి :** గుడిపల్లి మండల కేంద్రంలో గురువారం వనమహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి మొక్క నాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో కాలుష్యాన్ని కట్టడి చేస్తూ మన గ్రామాన్ని హరితమయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అరవపల్లి శ్రీనయ్య, వార్డు సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్ భూతం అనిత, విబిజి రాంజీ, కూలీలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కొత్తకుంటపల్లి గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

## గ్రామ సర్పంచ్ జ్ఞానేశ్వర రెడ్డి



**నాగర్ కర్నూల్ ,అక్షిత ప్రతినిధి:** గ్రామంలో ఉన్న ప్రతి లబ్ధిదారునికి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం గురువారం లింగాల మండల పరిధిలోని కొత్త కుంటపల్లి గ్రామంలో గ్రామ సర్పంచి జ్ఞానేశ్వర్ రెడ్డి అధ్యక్షతన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరికి కూడా స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కృష్ణాజి. తాసిల్దార్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, శివ, అంజి, తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సేవల్లో నిర్లక్ష్యానికి తావులేదు

## మారుమూల ప్రాంతాల్లో వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి

## ఫారం పాండ్ పనులను నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశం

## వెన్నచర్ల పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్






**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** మారుమూల గ్రామాల్లో నివసించే ప్రజలకు పట్టణ ప్రాంతాల్లో లభించే స్థాయిలో నాణ్యమైన వైద్య సేవలు అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు సకాలంలో మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవల నాణ్యతను మరింత మెరుగుపరిచి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

గురువారం కొల్లాపూర్ నియోజకవర్గం పెద్దకొత్తపల్లి మండలంలోని వెన్నచర్ల, నక్కలపల్లి గ్రామాలలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా వెన్నచర్ల గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి వైద్య సేవలను పరిశీలించారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, వైద్యులు, సిబ్బంది హాజరు, మందుల నిల్వలు, చికిత్స విధానం, ప్రసూతి సేవలు, అత్యవసర వైద్య సేవలపై వైద్య సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు.

ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సకాలంలో వైద్యం అందించాలని, వైద్య సేవల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా మారుమూల గ్రామాల ప్రజలు వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. వైద్య సిబ్బంది ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ సేవాభావంతో పనిచేయాలని, ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో మరింత నమ్మకం కలిగేలా కృషి చేయాలని ఆదేశించారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతినెల ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయి, ఎంతమంది రోగులకు ఓపీ సేవలు అందుతున్నాయి, ఎన్ని రక్త నమూనాలు సేకరిస్తున్నారు అనే వివరాలను వైద్యులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం నేపథ్యంలో మలేరియా, డెంగ్యూ తదితర సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించాలని వైద్యులకు సూచించారు. ఆసుపత్రిలోని ప్రసవ గది, ప్రయోగశాలను పరిశీలించడంతో పాటు సంబంధిత రికార్డులను తనిఖీ చేశారు. ఓపీకి వస్తున్న రోగుల సంఖ్య, వారికి అందుతున్న వైద్య సేవల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

అనంతరం నక్కలపల్లి గ్రామ పరిధిలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ గ్రామసభలో కలెక్టర్ పాల్గొని. అనంతరం గ్రామానికి చెందిన రైతు బోలె ఈశ్వరయ్య పొలంలో వి.బి.జీ. రాంజీ పథకం కింద నిర్మించనున్న ఫారం పాండ్ నిర్మాణ పనులను ఈ సందర్భంగా కలెక్టర్ ప్రారంభించారు. నిర్మాణ పనులను నాణ్యతతో పూర్తి చేయాలని తెలిపారు.

ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రయోజనాలు గ్రామీణ ప్రజలకు నేరుగా చేరేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలకు అందించే ప్రతి సేవలో పారదర్శకత, జవాబుదారీతనం, నాణ్యత ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీఓ బన్సీలాల్, తహశీల్దారు, గ్రామ సర్పంచ్, సంబంధిత శాఖల అధికారులు, వైద్య సిబ్బంది, గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో ఎర్రవల్లి విద్యార్థి మనోజ్‌కు రజత పతకం...

## పాఠశాల డైరెక్టర్ వీర శ్రీనివాసరెడ్డి



**ఎర్రవల్లి అక్షిత న్యూస్:** ఎర్రవల్లి మండల కేంద్రంలోనిఎర్రవల్లి శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ సీబీఎస్ఈ స్కూల్ కు చెందిన విద్యార్థి టి. మనోజ్ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ కనబరిచి రజత పతకం సాధించాడు.

టి.మనోజ్ తండ్రి రామకృష్ణ 12 వ తెలంగాణ రాష్ట్ర జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో అండర్-14 విభాగంలో ద్వితీయ స్థానం సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు గర్వకారణంగా నిలిచాడు.

తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 26, 27 తేదీలలో హనుమకొండలోని జె.ఎన్.స్టేడియంలో నిర్వహించిన ఈ రాష్ట్ర స్థాయి ఛాంపియన్‌షిప్‌లో మనోజ్ తన ప్రతిభను చాటుకున్నాడు.

ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ వీర శ్రీనివాస్ రెడ్డి, చైర్మన్ వీర గోవర్ధన్ రెడ్డి, ప్రిన్సిపాల్ శివకుమార్ మనోజ్ ను అభినందించారు. అతని అంకితభావం, కృషి, క్రీడాస్ఫూర్తి పాఠశాలకు ఎంతో గర్వకారణమని వారు పేర్కొన్నారు.

భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పాఠశాల యాజమాన్యం, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు ఆకాంక్షించారు.

మనోజ్ విజయానికి కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయులు అనిల్ కుమార్, అశోక్, రమేష్ లను పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది. విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను ప్రోత్సహిస్తూ, వారికి అవసరమైన శిక్షణ అందిస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులను అభినందించారు.

# అక్రమ బ్లాస్టింగ్‌కు పాల్పడుతున్న భారత్‌మాల ప్రాజెక్టు కంపెనీపై చర్యలు తీసుకోవాలి

## గొంగళ్ల రంజిత్ కుమార్

## పురుగుల మందు తాగి చికిత్స పొందుతున్న రైతు యేసును పరామర్శించిన టీఆర్ఎస్ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జి



**గద్వాల / అక్షిత న్యూస్:** గద్వాల నియోజకవర్గంలోని గట్టు మండలం సల్కాపురం గ్రామంలో భారత్‌మాల ప్రాజె క్టుకు సంబంధించిన క్రషర్ మిషన్, బ్లాస్టింగ్ కారణంగా రైతులు, గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జి గొంగళ్ల రంజిత్ కుమార్ అన్నారు. ఈ సమస్యపై ప్రభుత్వం, జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. భారత్‌మాల ప్రాజెక్టు కంపెనీకి సంబంధించిన క్రషర్ మిషన్, బ్లాస్టింగ్ వల్ల దుమ్ము, ధూళి, భారీ ప్రకంపనలు ఏర్పడుతున్నాయని, దీంతో తన బోరు ఎండిపోతుందని పలుమార్లు అధికారులకు విన్నవించినా న్యాయం జరగలేదని రైతు యేసు ఆవేదన చెందారు. ఈ క్రమంలో పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఆయన ప్రస్తుతం గద్వాల ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న గొంగళ్ల రంజిత్ కుమార్ ఆసుపత్రికి వెళ్లి రైతు యేసును పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ, సల్కాపురం గ్రామానికి చెందిన రైతు యేసు తన పట్టా భూమిలో సుమారు మూడు ఎకరాల్లో వ్యవసాయం చేసుకుంటున్నారని తెలిపారు. ఆయన వ్యవసాయ భూమికి సమీపంలో భారత్‌మాల ప్రాజెక్టు కాంట్రాక్టర్ బ్లాస్టింగ్‌కు పాల్పడుతుండటంతో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లే పరిస్థితి ఏర్పడిందన్నారు.

ప్రజల ప్రాణాలు, రైతుల పంటలకు నష్టం కలిగించే విధంగా క్రషర్ నిర్వహణ కొనసాగించడం సరికాదన్నారు. రైతుల సమస్యపై జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి భారత్‌మాల ప్రాజెక్టుకు సంబంధించిన క్రషర్ మిషన్‌ను నిలిపివేయడంతో పాటు బ్లాస్టింగ్ వల్ల ప్రజలకు, రైతులకు కలుగుతున్న ఇబ్బందులపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన నాయకులు బుచ్చిబాబు, కార్తీక్ విష్ణు, మీసాల కిష్టన్న, గోవిందు, మల్దకల్ విజయ్, రమేష్, రంగస్వామి, లక్ష్మన్న, స్వామి, శాంతిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణ దిశగా
# అధికారులు చర్యలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**అక్షిత బ్యూరో, మంచిర్యాల :** జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణ దిశగా అధికారులు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో డిసిపి ఎ. భాస్కర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్య రహిత మంచిర్యాల జిల్లా సాధనలో భాగంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఈ సంవత్సరం ఇప్పటి వరకు 49 కేసులు నమోదు చేయడం జరిగిందని, ఇందులో 103 మందిని గుర్తించడం జరిగిందని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగదారులను గుర్తించి కోర్టు ద్వారా 30 మందిని డ్రగ్ డి-అడిక్షన్ కేంద్రాలకు తరలించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. విద్యా సంస్థలలో విద్యార్థులచే యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, వారి ద్వారా ప్రతి నెల అవగాహన కార్యక్రమాలు, మాదకద్రవ్యాల నియంత్రణపై క్విజ్, డ్రాయింగ్ మొదలగు పోటీలను నిర్వహించాలని తెలిపారు. విద్యాసంస్థలకు 100 మీటర్ల పరిధిలో బెల్ట్ షాపులు నిర్వహించడం, పొగాకు సంబంధిత ఉత్పత్తులను అమ్మడం నిషేధించడం జరిగిందని, ఆ దిశగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మెడికల్, ఐటిఐ, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో నిత్యం మాదక ద్రవ్యాల వినియోగంపై విద్యార్థులను గమనిస్తూ మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలోని మద్యం దుకాణాలు నిర్ణీత సమయానికి మూసివేసేలా చర్యలు తీసుకోవాలని, బెల్ట్ షాపులను నియంత్రించాలని తెలిపారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గంజాయి తదితర మొక్కల సాగు చేసే వారిని గుర్తించాలని తెలిపారు. డ్రగ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో మెడికల్ షాప్ లను నిత్యం పర్యవేక్షించాలని, సరైన ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులను విక్రయించే షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

అనంతరం జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణపై పోలీస్, రవాణా, జాతీయ రహదారులు, రోడ్లు భవనాలు, ఆర్.టి.సి., విద్యుత్, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులతోరోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు పటిష్టంగా అమలు చేయాలని, వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్లు, ఇతర రోడ్డు భద్రత సూచికలు ఏర్పాటు చేయాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని రోడ్లపై చెత్త, ఆటంకాలను వెంటనే తొలగించాలని, ట్రాఫిక్ పోలీసు విభాగం రోడ్లపై అనధికార వాహన నిలుపుదల, నిబంధనల ఉల్లంఘన పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్లపై తక్కువ విజిబిలిటీ ఉన్న చోట్ల లైటింగ్ ఏర్పాటు చేయాలని, జాతీయ రహదారులపై రంబుల్ స్ట్రిప్స్, లైటింగ్, జాగ్రత్త సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్లపై అదుపు తప్పిన, ఓవర్ లోడెడ్ వాహనాలు, పరిమితికి మించి వేగంగా వెళ్లే వాహనాలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లాలో ఈ సంవత్సరం ఇప్పటి వరకు 95 లైసెన్సులు రద్దు చేయడం జరిగిందని, ఫిట్ నెస్ లేని స్కూల్ బస్సులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ట్రాఫిక్ పోలీసు అధికారులు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి చేయడంలో కఠినంగా వ్యవహరించాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లు తమ పరిధిలో రోడ్ల భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టాలని, గ్రామీణ ప్రాంతాలలో, అంతర్గత రహదారులలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లా వ్యాప్తంగా వేగ పరిమితి బోర్డులు, హెచ్చరిక బోర్డులు, జాగ్రత్త సూచికలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఓవర్ లోడింగ్, మితిమీరిన వేగం, డ్రంక్ అండ్ డ్రైవింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్ లపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్లపై సంచరించే పశువులను అందుబాటులో ఉన్న గోశాలకు తరలించాలని, నూతన గోశాల ఏర్పాటుకు భూమిని కేటాయించడం జరిగిందని త్వరితగతిన పనులు చేపట్టి పూర్తి చేయాలని తెలిపారు. రహదారి ప్రమాదాలు, మరణాలు తగ్గించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, మంచిర్యాల, బెల్లంపల్లి, జైపూర్ ల ఏసిపిలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## జీలుగుపల్లి గ్రామంలో
## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**గ్రామ సర్పంచ్ రవీందర్ నాయక్**



**నాగర్ కర్నూల్ ,అక్షిత ప్రతినిధి:** గ్రామంలో ఉన్న ప్రతి లబ్ధిదారునికి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం గురువారం లింగాల మండల పరిధిలోని జీలుగుపల్లి గ్రామంలో గ్రామ సర్పంచి రవీందర్ అధ్యక్షతన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరికి కూడా స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఇందిరా, విజయమ్మ, గణేష్ ,జ్ఞానేశ్వర్, పంచాయతీ కార్యదర్శి కురుమయ్య, సీనియర్ మేట్ శ్రీను, మాజీ ఎంపీటీసీ సభ్యులు కృష్ణ, రాజు, మాజీ సర్పంచి నిరంజన్, సాయిబాబు, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## శాయిన్ పేట్ గ్రామంలో
## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**లింగాల తాసిల్దార్ బి వెంకటేష్**



**నాగర్ కర్నూల్ ,అక్షిత ప్రతినిధి:** గ్రామంలో ఉన్న ప్రతి లబ్ధిదారునికి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం గురువారం లింగాల మండల పరిధిలోని శాయిన్ పేట్ గ్రామంలో గ్రామ ఉప సర్పంచ్ శారద అధ్యక్షతన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ బి వెంకటేష్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరికి కూడా స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ తిరుపతమ్మ జూనియర్ అసిస్టెంట్ సతీష్, జిపిఓ భాస్కర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మెరుగు రాజు, వాడు మెంబర్లు, వివో ఏ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు

## పోలీసులకు రాఖీ కట్టిన
## నలంద విద్యార్థులు



**చౌటుప్పల్/ అక్షిత న్యూస్:** ఆడపిల్లలకు సమాజంలో సంపూర్ణ రక్షణ కల్పించడంతో పాటు, వారు స్వేచ్ఛగా చదువుకొని తమ జీవితంలో ఉన్నతంగా ఎదిగేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల గర్ల్స్ కన్వీనర్ పల్లం సృజన కోరారు. శుక్రవారం రక్షాబంధన్ ను పురస్కరించుకొని ఒకరోజు ముందుగా గురువారం ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో,ఎస్ఎఫ్ఐ నలంద డిగ్రీ కళాశాల కమిటీ విద్యార్థినులతో కలిసి పోలీస్ స్టేషన్ ను సందర్శించి చౌటుప్పల్ సీఐ మన్మధ కుమార్, ఎస్ఐలకు, పోలీస్ సిబ్బందికి రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అమ్మాయిలపై జరుగుతున్న దాడులు, అఘాయిత్యాలను అరికట్టాలని, మహిళలకు రక్షణ కల్పించడంలో పోలీస్ శాఖ మరింత కఠినంగా వ్యవహరించాలని వారు కోరారు. ఈ సందర్భంగా సీఐ మన్మధ కుమార్ మాట్లాడుతూ.. రాఖీ పండుగ తోబుట్టువుల ఆత్మీయ బంధానికి ప్రతీక అని కొనియాడారు. విద్యార్థులు చదువులో రాణిస్తూ ఉన్నత స్థాయికి చేరుకుని దేశ సేవకు అంకితం కావాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నలంద డిగ్రీ కళాశాల కమిటీ విద్యార్థినీలు, ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల అధ్యక్ష కార్యదర్శులు దాసరి ప్రకాష్ ,తిగుళ్ళ శ్రీనివాస్ మండల నాయకులు సుర్వి అరవింద్, పోలేపల్లి మల్లేష్ విద్యార్థినిలు చంద్రిక, శ్రీవల్లి,పావని ,శిరీష, దీప,విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

## సల్కాపురం గ్రామ ప్రజలకు ప్రమాదంగా ఉన్న
# అనుమతులు లేని క్రషర్‌ను మూసివేయాలి

**బ్లాస్టింగ్‌తో నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి**



**గద్వాల / అక్షిత న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా గట్టు తహసీల్దార్ కార్యాలయం ముందు సల్కాపురం గ్రామ యువత, భీమ్ ఆర్మీ ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇంచార్జి మాచర్ల ప్రకాష్ నేతృత్వంలో ధర్నా నిర్వహించారు. సల్కాపురం గ్రామానికి ప్రమాదకరంగా మారిన అనుమతులు లేని క్రషర్‌ను వెంటనే మూసివేయాలని డిమాండ్ చేశారు. క్రషర్‌లో జరుగుతున్న బ్లాస్టింగ్ కారణంగా భారీగా దుమ్ము, దుర్వాసన వ్యాపించి గ్రామ ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్లాస్టింగ్ తీవ్రతతో ఇళ్లలో ప్రకంపనలు ఏర్పడి ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు. బ్లాస్టింగ్ కారణంగా రైతుల పొలాల్లో పెద్దపెద్ద రాళ్లు పడటంతో పాటు దుమ్ము చేరి పంటలు దెబ్బతింటున్నాయని ఆరోపించారు. దీంతో నష్టపోయిన రైతులకు తగిన పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అలాగే క్రషర్‌కు సంబంధించిన టిప్పర్లు గ్రామం గుండా నిరంతరం రాకపోకలు సాగించడం వల్ల గ్రామంలోని బీటీ రోడ్డు పూర్తిగా దెబ్బతిందని, వెంటనే కొత్త బీటీ రహదారిని నిర్మించాలని కోరారు. సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ విజయ్ కుమార్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ కరుణాకర్‌కు వినతిపత్రం అందజేసి ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో సల్కాపురం సర్పంచ్ తిమ్మప్ప, ఉప సర్పంచ్ గురుస్వామి, లక్ష్మణ్, జైరాజు, ఆనంద్, నల్లరాజు, ఎం. నర్సింహులు, ఇసాక్, ఎన్. రాజు, ఆనంద్, జైరాజు, దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY



# చౌటుప్పల్‌లో అఖిలపక్షం వార్డు కౌన్సిలర్ల నిరసన

## కౌన్సిల్ సమావేశాన్ని బహిష్కరించి కార్యాలయం ఎదుట ఆందోళన....



**చౌటుప్పల్ /అక్షిత న్యూస్:** చౌటుప్పల్ మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట అఖిలపక్షం వార్డు కౌన్సిలర్లు గురువారం నిరసనకు దిగారు. కౌన్సిల్ సమావేశాన్ని బహిష్కరించి మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ మినిట్ బుక్, ఎంపీ రికార్డు, తొలి కౌన్సిల్ సమావేశంలో చేసిన తీర్మానాలను చూపించకపోవడంపై కౌన్సిలర్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు అడిగిన రికార్డులను అందుబాటులో ఉంచకుండా ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదని మండిపడ్డారు.అదేవిధంగా మున్సిపల్ కార్యాలయ మరమ్మతుల కోసం విడతల వారీగా ఖర్చు చేసినట్లు చెబుతున్న రూ.40 లక్షల నిధులపై వివరాలు అడిగినా సమాధానం ఇవ్వడం లేదని వారు ఆరోపించారు. మున్సిపాలిటీలో చేపట్టిన వివిధ పనులపై ప్రశ్నిస్తే అధికారులు స్పష్టమైన సమాచారం ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కమిషనర్ ఏకపక్ష నిర్ణయాలను మానుకోవాలని, కౌన్సిలర్లకు అవసరమైన రికార్డులు, పనుల వివరాలు పారదర్శకంగా అందించాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ వ్యవహారాల్లో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేస్తూ నిబంధనల ప్రకారం పాలన సాగించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొయ్యడ శేఖర్ గౌడ్, బిజెపి ఫ్లోర్ లీడర్ బుడ్డ సురేష్, వార్డు కౌన్సిలర్లు ఊదరి యాదయ్య, గడ్డం ఇందిరా రాజరత్నం, పోలేపల్లి లక్ష్మీ ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# భూముల రీ సర్వే వివరాలు పక్కాగా నమోదు చేయాలి

## అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

### ఇల్లంతకుంట మండలం సిరికొండలో భూ భారతి కింద భూముల రీ సర్వేను పరిశీలించిన అదనపు కలెక్టర్



**రాజన్న సిరిసిల్ల అక్షిత బ్యూరో:** భూ భారతి కింద భూముల రీ సర్వే వివరాలు పక్కాగా నమోదు చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు.ఇల్లంతకుంట మండలం సిరికొండ గ్రామంలో భూ భారతి కింద రోవర్ యంత్రంతో భూముల రీ సర్వే పనులు కొనసాగుతుండగా, గురువారం అదనపు కలెక్టర్ క్షేత్రస్థాయిలో రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, అటవీ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. సర్వే వివరాలు ఎలా తీసుకుంటారో పరిశీలించి.. అడిగి తెలుసుకున్నారు.

అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో భూ భారతి కింద భూముల రీ సర్వే పనులు పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామంలో సర్వే పై రైతులకు ముందుగా సమాచారం అందించాలని సూచించారు.

కార్యక్రమంలో ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్, తహసీల్దార్ సురేష్ అధికారులు సిబ్బంది ఉన్నారు.

# తప్పుల్లేని ఓటర్ జాబితా రూపకల్పనే ఎస్ఐఆర్ లక్ష్యం

## అర్హులైన ప్రతి ఓటరుకు ఓటు హక్కు కల్పించాలి

## జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

### నోటీసులు జారీ చేసిన ఓటర్ల వివరాలను ఆధారాలతో పరిశీలించి ఒక ఓటర్ వివరాలను అప్లోడ్ చేసిన కలెక్టర్

### వెన్నచర్లలో నోటీసుదారులతో నిర్వహించిన హియరింగ్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్





**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** ఓటర్ జాబితాలోని చిన్నచిన్న తప్పులను సరిచేసి, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా స్పష్టమైన, ఖచ్చితమైన ఓటర్ జాబితాను రూపొందించడమే ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రధాన ఉద్దేశమని, అందులో భాగంగానే నోటీసుదారులతో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ స్పష్టం చేశారు.

బుధవారం కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పెద్దకొత్తపల్లి మండలం వెన్నచర్ల గ్రామంలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా నోటీసులు జారీ చేసిన ఓటర్లతో బీఎల్వో స్థాయిలో నిర్వహిస్తున్న హియరింగ్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. హియరింగ్ నిర్వహిస్తున్న విధానాన్ని స్వయంగా పరిశీలించి, ఒక ఓటర్ వివరాలను యాప్ లో అప్లోడ్ చేసిన జిల్లా కలెక్టర్, ఓటర్ల నుంచి స్వీకరిస్తున్న వివరాలు, ఆధారాలు, అభ్యంతరాలపై సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

గ్రామ పరిధిలో మూడు పోలింగ్ కేంద్రాల్లో ఉన్న మొత్తం 3010 మంది ఓటర్ల ఉండగా కేవలం 43 మంది ఓటర్లకు చిన్నచిన్న తప్పులను సరి చేసేందుకు నేటి నిర్వహించిన గ్రామ సభకు 43 మంది ఓటర్లు హాజరైనట్లు తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ......, ఓటర్ జాబితా ప్రజాస్వామ్య వ్యవస్థకు అత్యంత ప్రాధాన్యమైన పత్రం అని అన్నారు. జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఉండటంతో పాటు, సమోదైన ఓటర్ల వివరాలు కూడా ఖచ్చితంగా ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని.

ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా గుర్తించిన అంశాలపై సంబంధిత ఓటర్లకు నోటీసులు జారీ చేసి, వారి నుంచి వివరణలు, అవసరమైన ఆధారాలను స్వీకరిస్తున్నామని తెలిపారు. నోటీసులు అందుకున్న ప్రతి ఓటరికి తన వాదనను వినిపించే అవకాశం కల్పించాలని, వారు సమర్పించే ఆధారాలను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే తదుపరి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు పేరు కూడా అనవసరంగా జాబితా నుంచి తొలగిపోకూడదు. అదే సమయంలో అనర్హమైన లేదా తప్పుగా నమోదైన వివరాలు కూడా కొనసాగకుండా చూడాలి" అని కలెక్టర్ స్పష్టం చేశారు. ఓటర్ జాబితాలోని ప్రతి నమోదును నిబంధనల మేరకు పరిశీలించి, అవసరమైన సవరణలను ఆధారాల ఆధారంగా మాత్రమే చేపట్టాలని సూచించారు.

ఓటర్ల పేరు, చిరునామా, వయస్సు తదితర వివరాల్లో ఏవైనా తప్పులు ఉన్నట్లయితే సంబంధిత ఆధారాలతో వాటిని సరిచేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. గ్రామస్థాయిలో నిర్వహిస్తున్న హియరింగ్ కార్యక్రమాల ఉద్దేశాన్ని ప్రజలకు స్పష్టంగా వివరించి, ఎలాంటి అపోహలకు తావులేకుండా ప్రక్రియను కొనసాగించాలని అధికారులను ఆదేశించారు.

హియరింగ్‌కు హాజరయ్యే ప్రతి ఓటరును బాధ్యతాయుతంగా విచారించి, వారు సమర్పించే పత్రాలను పరిశీలించాలని బీఎల్వోలకు సూచించారు. హియరింగ్ ప్రక్రియలో పూర్తి పారదర్శకత, నిష్పక్షపాత వైఖరి, నిబంధనల అమలు ప్రధానంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ఎలాంటి ఒత్తిళ్లు, పక్షపాతాలకు అవకాశం లేకుండా ప్రతి అభ్యర్థనను సమాన దృష్టితో పరిశీలించాలని ఆదేశించారు.

ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, ప్రతి ఓటరు తమ ఓటర్ వివరాలను పరిశీలించుకోవాలని, గ్రామంలో మూడు పోలింగ్ కేంద్రాల పరిధిలో అందజేసిన నోటీసులు తక్కువగానే ఉన్నాయని , ఒకేరోజు నిర్వహిస్తున్న గ్రామ సభ ద్వారా ఏవైనా పొరపాట్లు లేదా అభ్యంతరాలు ఉంటే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఓటర్ జాబితా సవరణకు సంబంధించి ప్రజలకు అవసరమైన సమాచారం, మార్గదర్శకత్వాన్ని బీఎల్వోలు అందించాలని తెలిపారు.

గ్రామస్థాయిలో నిర్వహిస్తున్న హియరింగ్ కార్యక్రమాల ద్వారా ఓటర్ల సమస్యలను పరిష్కరించడంతో పాటు, తుది ఓటర్ జాబితా మరింత స్పష్టంగా, ఖచ్చితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియలో ఓటర్ జాబితాకు ఉన్న ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి అధికారి, బీఎల్వో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

వెన్నచర్లలో నిర్వహించిన హియరింగ్ ప్రక్రియను పరిశీలించిన అనంతరం సంబంధిత అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. గ్రామానికి అవసరమైన మీసేవ కేంద్రాన్ని మంజూరు చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేలా జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్, తాహసిల్దార్ శ్రీనివాసులు, గ్రామ సర్పంచ్ , బి ఎల్ వోలు సంబంధిత ఎన్నికల అధికారులు, బీఎల్వోలు, ఎన్నికల సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పాలెంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ

## హాజరైన దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



**వనపర్తి అక్షిత ప్రతినిధి :** కొత్తకోట మండలం పాలెం గ్రామంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ముసాయిదాపై నిర్వహించిన గ్రామసభలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. 2026 అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకునే యువత తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకునేందుకు నిర్ణీత డిక్లరేషన్, అవసరమైన ధ్రువపత్రాలతో ఫారం-6 సమర్పించాలని తెలిపారు. అదేవిధంగా ముసాయిదా ఓటరు జాబితాలో పేరు, వయస్సు, చిరునామా, ఫొటో లేదా ఇతర వివరాల్లో తప్పులు ఉన్నట్లయితే, వాటి సవరణ కోసం డిక్లరేషన్‌తో పాటు తగిన ఆధారాలను జతచేసి ఫారం-8 సమర్పించాలని సూచించారు. అర్హత లేకపోయినా ఓటరు జాబితాలో నమోదైన వ్యక్తుల వివరాలను గుర్తించి, అలాంటి నమోదుపై అభ్యంతరాలను నిర్ణీత ఫారం-7 ద్వారా సమర్పించాలని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన హక్కు అని, అర్హత ఉన్న ప్రతి యువతీ యువకుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవడంతో పాటు ఓటర్ల జాబితాలో తమ వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలని ఎమ్మెల్యే జిఎంఆర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుభాష్ నాయుడు, ఎంపీడీఓ వినీత్, సర్పంచ్ నీరజ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బిచుపల్లి యాదవ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పంట మార్పిడి విధానాలతో రైతులకు మేలు



**నానో యూరియా వినియోగించేలా ప్రోత్సహించాలి**

**ఆయిల్ పామ్ తోటలతోనూ మంచి ఆదాయం**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**గద్వాల అక్షిత న్యూస్:** పంట మార్పిడి విధానాలతో రైతులకు మేలు జరుగుతుందని, ప్రస్తుత ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురుస్తున్నందున అన్నదాతలు ఆరుతడి పంటలు సాగు చేసేలా సంబంధిత అధికారులు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.

ఇండియన్ ఫార్మర్స్ ఫర్టిలైజర్ కోఆపరేటివ్ లిమిటెడ్ సహకారంతో, వ్యవసాయ, ఇఫ్కో క్రిడ సంస్థల ఆధ్వర్యంలో గురువారం ఐడిఓసి సమావేశపు మందిరంలో జిల్లాలోని వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులకు నానో ఎరువులపై నిర్వహించిన అవగాహన సదస్సుకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

నకిలీ విత్తనాలు, ఎరువులు సరఫరా చేసే వారిపై కఠిన చర్యలను తీసుకోవాలని, అన్నదాతలకు నష్టం వాటిల్లకుండా సంబంధిత అధికారులు చిత్తశుద్ధితో పనిచేయలన్నారు.

జూరాల ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో తగ్గడంతో రైతులు కాలువల ద్వారా సాగునీటిపై ఎక్కువగా



ఆధారపడకుండా కూరగాయలు, పప్పు దినుసులు వంటి స్వల్పకాలిక ఆరుతడి పంటలపై దృష్టి సారించాలన్నారు.

ప్రస్తుతం ఖరీఫ్ లో పంటలు సాగు చేయని రైతులు రబీ సీజన్ కు త్వరగా వెళ్లే అవకాశం ఉన్నందున రబీ సీజన్ లో కూడా వరికి బదులుగా ఆరుతడి పంటలు సాగు చేసేలా రైతులకు అవగాహన కలిగించాలన్నారు.

ప్రభుత్వం నిర్దేశించిన ఏడు రకాల వరి విత్తనాలకు మాత్రమే ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా బోనస్ చెల్లించడం జరుగుతుందని ఇప్పటికే ప్రకటించినందున అధికారులు ఆ రకాలను సాగు చేసిన రైతుల వివరాలను సంబంధిత పోర్టల్ లో అప్లోడ్ చేయాలన్నారు.

ఇప్పటికే ఖరీఫ్ లో వరి సాగు చేసిన రైతులకు సాగునీరు సరిపోని సమయంలో బోరుబావులపై ఆధారపడాల్సి వస్తుందని, రబీలో ఎట్టి పరిస్థితుల్లో రైతులు వరి సాగు చేయకుండా ఆరుతడి పంటలకే ప్రోత్సహించాలన్నారు

సాధారణ యూరియాను అధిక మొత్తంలో వాడడం వలన నేల సారవంతత కోల్పోతుందని దీని స్థానంలో రైతులు నానో యూరియాను పెద్ద ఎత్తున వినియోగించేలా సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కలిగించాలన్నారు.

మహిళా స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ రుణాలతో మహిళా రైతులు డ్రోన్లను కొనుగోలు చేసి కూడా ఎరువుల పిచికారికి వినియోగించుకోవచ్చన్నారు.

జిల్లాలో డిజిటల్ క్రాప్ సర్వే శాతం పెరగాలని, రైతు భీమా దరఖాస్తులు పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు క్లెయిమ్ చేస్తూ పరిష్కరించాలని ఆదేశించారు. ఆయిల్ పామ్ తోటలతో రైతులకు మంచి రాబడులు ఉంటాయని, ఇందులో అంతర పంటలు సాగు చేసి కూడా అదనపు ఆదాయాన్ని అర్జించవచ్చన్నారు.

పిఎండిడికేపై పారామీటర్స్ లో ఉన్నతి సాధించేలా వ్యవసాయ శాఖ అధికారులు పనిచేయాలన్నారు.

ప్రకృతి, ఆర్గానిక్ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని, ప్రతి గ్రామం నుంచి చాంపియన్ ఫార్మర్స్ గుర్తించి డేటా పంపాలని ఆదేశించారు. వన మహోత్సవంను విజయవంతం చేసేందుకు సంబంధిత అధికారులతో సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాల్లో న్యూట్రి గార్డెన్స్ కు కృషి చేయాలని పేర్కొన్నారు.

జిల్లాలో రైతుల సంక్షేమానికి వ్యవసాయ శాఖ అధికారులు ఎల్లవేళలా క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ నిబద్ధతతో పనిచేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం పలువురు రైతులు నానో యూరియాను వినియోగించి తాము సాగు చేసిన పంటల గురించి అనుభవాలను తెలియజేశారు.

ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరప్ప, ఉద్యానవన శాఖ అధికారి రాజ్ కుమార్, ఇఫ్కో మేనేజర్ కృపాశంకర్, క్రిడ సీనియర్ శాస్త్రవేత్త గిరిజాదేవి, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్లో మండల మహిళా సమాఖ్య ఎన్నికలు



**చౌటుప్పల్ /అక్షిత న్యూస్:** చౌటుప్పల్ మండల మహిళా సమాఖ్య కు సంబంధించిన ఎన్నికలను గురువారం సంబంధిత కార్యాలయంలో నిర్వహించారు. జిల్లా కేంద్రం నుండి ఎలక్షన్ ఆఫీసర్ డీపీఎం యఫ్ఐ కట్ట వెంకటేశం హాజరు కాగా వారి ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండల మహిళా సమాఖ్య ఎలక్షన్స్ ను నిర్వహించారు. ఈ ఎలక్షన్స్ లో అన్ని సంఘ బంధాల అధ్యక్షులు పాల్గొనగా, సంఘ బంధాల అధ్యక్షుల నుండి మొదటగా కార్యనిర్వాహక కమిటీ ఈ సి ఎన్నుకోవడం జరిగింది. తదుపరి ఈసీ నుండి ఆఫీస్ బేరర్స్ ను ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షురాలిగా కొలుకులపల్లి అలివేలు, కైతాపురం సంఘ బంధం కార్యదర్శిగా తీగుళ్ల రమణ, చిన్న కొండూరు సంఘ బంధం కోశాధికారిగా శాఘ. సుమలత ఎలగిరి సంఘ బంధం గా ఎన్నుకోవడం జరిగిందని ఎన్నికల అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం యాదయ్య, సీసీ లు విమల, నరసింహ, కల్పన మరియు అకౌంటెంట్ ఇందిరా ఆపరేటర్ మల్లేశం లు పాల్గొన్నారు.

## ప్రకృతి పరిరక్షణలో..హై రేంజ్ ప్రపంచ రికార్డును సాధించిన చిన్నారి ప్రకృతి బ్లెస్సిని శాలువాతో అభినందించిన ప్రభుత్వ విప్



**రాజన్న సిరిసిల్ల అక్షిత బ్యూరో:** ప్రకృతి పర్యావరణ పరిరక్షణ కోసం విశేష కృషి చేస్తూ "ఐ రేంజ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించిన చిన్నారి ప్రకృతి బ్లెస్సిని వేములవాడ శాసన సభ్యులు ప్రభుత్వ విప్ ఆది ఆది శ్రీనివాస్ బుధవారం తన క్యాంపు ఆవరణంలో శాలువాతో సత్కరించి అభినందించారు. చిన్న వయసులోనే పర్యావరణ పరిరక్షణపై అపారమైన అవగాహన పెంచుకుని, సమాజంలో చైతన్యం తెచ్చేందుకు ప్రకృతి బ్లెస్సి చేస్తున్న సేవలు ఎందరికో ఆదర్శనీయమని , బ్లెస్సి మూడవ సంవత్సరం నుండి ప్రకృతి సంరక్షణ కోసం విత్తనాలను సేకరించి విత్తన బంతులను చేసి అడవుల్లోకి వెళ్లి విత్తనాలను చల్లడం అతి చిన్న వయసులో ప్రాణవాయువును ఇచ్చే ప్రకృతికే ప్రాణం పోస్తున్న చిన్నారి ప్రకృతి బ్లెస్సి సిరిసిల్ల జిల్లా ఆణిముత్యం అని తాను అడవుల్లో నాటుతున్నవిత్తు ,భావితరాలకు భవిష్యత్తు అని ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్ చిన్నారి బ్లెస్సిని కొనియాడారు.

భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన గాలి, నీరు, వాతావరణంఅందించాలంటే ప్రతి ఒక్కరూ చెట్లను నాటడమే కాకుండా వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ఉందని వారు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా చిన్నారి ప్రకృతి బ్లెస్సిని శాలువాతో సత్కరించి, అభినందనలు తెలియజేశారు. ప్రకృతిపై ఈ చిన్నారి చూపుతున్న ప్రేమ, చేస్తున్న కృషి సమాజంలోప్రశంసనీయమని, ముమ్ముందు ఇలాంటి మరెన్నో అంతర్జాతీయ పురస్కారాలు పొందాలని , ప్రకృతి సంరక్షణతో పాటు చదువులోను ముందుండాలని , నీవు చేస్తున్న కృషికి చదువుతో భవిష్యత్తులో మంచి ఫలితం దక్కుతుందని, వారు ఆకాంక్షించారు.

# వాల్మీకి భవన్, వ్యాపార దుకాణ సముదాయాల ప్రారంభోత్సవంలో పాల్గొన్న నాయకులు

**అలంపూర్ / అక్షిత న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలో వాల్మీకి బోయల ఆర్థిక స్వావలంబనకు తోడ్పడేలా ఏర్పాటు చేసిన వ్యాపార దుకాణ సముదాయాలు, వాల్మీకి భవన్ ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. వాల్మీకి భవన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారితో కలిసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్షావలి ఆచారి వాల్మీకి భవన్‌ను ప్రారంభించారు. అనంతరం వాల్మీకి బోయల ఆర్థిక స్వావలంబనకు తోడ్పడేలా ఏర్పాటు చేసిన వ్యాపార దుకాణ సముదాయాల ప్రారంభోత్సవంలో బాసు





హనుమంతు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వాల్మీకి కమిటీ సభ్యులు బాసు హనుమంతు నాయుడును శాలువాతో ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం అధ్యక్షుడు వీరన్న, మున్సిపల్ కౌన్సిలర్లు మద్దిలేటి, సులోచనమ్మ, మాజీ కౌన్సిలర్ బోయ లక్ష్మన్న, ఉప్పల తిప్పన్న, హనుమన్న, పాండురంగ, లక్ష్మన్న, బసవరాజు బాబు, వాల్మీకి సంఘం నాయకులు సత్యరాముడు, రామదాసు, ముని మౌర్య, శ్రీరాములు, రాముడు, డ్యామ్ శ్రీను, అరవిందు, రజినిబాబు, తిమ్మప్ప, మహేష్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ చేయనున్న రామమూర్తికి ఘన వీడ్కోలు



మందమర్రి, అక్షిత ప్రతినిధి: సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కార్పొరేట్ విభాగం జీఎం (ఈఅండ్ఎం) సోమయాజులు వి. రామమూర్తి ఆగస్టు 31న పదవీ విరమణ చేయనున్న సందర్భంగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో గురువారం ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు.ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అధికారులు రామమూర్తి సింగరేణి సంస్థకు అందించిన సుదీర్ఘ సేవలను కొనియాడారు. అనంతరం శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ అభివృద్ధితో పాటు కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ల పనితీరు మెరుగుపరచడంలో రామమూర్తి అందించిన సేవలు అభినందనీయమన్నారు. సుదీర్ఘకాలం పాటు ఎలాంటి మచ్చ లేకుండా, పూర్తి నిబద్ధతతో విధులు నిర్వహించి సంస్థ ప్రగతికి విశేషంగా కృషి చేశారని ప్రశంసించారు.కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం జి.ఎల్. ప్రసాద్, ఏరియా ఇంజనీర్ (ఈఅండ్ఎం) బాలాజీ భగవతి జా, ఏజీఎం (ఎఫ్అండ్ఏ) ఆర్.వి.ఎస్.ఆర్.కె. ప్రసాద్, కేకే ఏజెంట్ ఖాదిర్, కేకే ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాంబాబు, ప్రాజెక్ట్ ఇంజనీర్ వంశీధర్, డీజీఎం (ఐఈడీ) కిరణ్ కుమార్, ఆర్కేపీ, సీఎచ్పీ, ఎస్ఈ చంద్రమౌళి, ఎస్ఈ (ఈఅండ్ఎం) నరేష్ తదితర అధికారులు పాల్గొని రామమూర్తికి శుభాకాంక్షలు తెలిపారు.

## విశాల భారతిలో ఘనంగా వరలక్ష్మీ వ్రతం



చౌటుప్పల్/ అక్షిత న్యూస్: చౌటుప్పల్ లోని విశాల భారతి హై స్కూల్ లో గురువారం బోనాల వేడుకలు, వరలక్ష్మి వ్రతం అంగరంగ వైభవంగా తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థు లు పోతురాజుల విన్యాసాలు చేస్తూ అందరినీ ఆకట్టుకున్నారు. విద్యార్థులు బోనాల ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ వీసం చైతన్య క్రాంతి వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన బోనాల మహోత్సవం తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని కొనియాడారు. వరలక్ష్మి వ్రతం విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చైతన్య క్రాంతి వర్ధన్ రెడ్డి, ప్రిన్సిపల్ ముత్యం శ్రీనివాస్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేసిన పి.ఓ ఐ, రాహుల్



భద్రాచలం అక్షిత న్యూస్ : అన్నా చెల్లెల అనుబంధం, ప్రేమ అనురాగానికి ప్రతీక రాఖీ పండుగని, జరుపుకుంటారని రాహుల్ అన్నారు.. ఈ నే పధ్యంలో ఏజెన్సీ గిరిజన ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ పండుగను ప్రజలు ప్రేమానురాగాలతో జరుపుకుంటారనిఅన్నారు.. అన్నా, చెల్లెలు ప్రేమానురాగాలతో, అనుబంధానికి ప్రతీగా నాకు నీవు రక్ష ,నీకు నేను రక్ష , ఇద్దరము కలిసి దేశానికి రక్ష, అనే సోదరి, సోదరా భావంతో రాఖీ పండుగను ఉత్సాహంగా

# అట్రాసిటీ బాధితులకు సత్వర న్యాయం చేయాలి...!

**కేసుల దర్యాప్తులో జాప్యం వద్దు...**

**సకాలంలో చార్జ్‌షీట్లు దాఖలు చేయాలి...**

**సివిల్ రైట్స్ డేను ప్రతి నెల పక్కాగా నిర్వహించాలి....**

**సాంఘిక బహిష్కరణలకు పాల్పడితే కఠిన చర్యలు...**

**అసైన్డ్ భూముల కబ్జాపై కలెక్టర్‌కు సమాచారం ఇవ్వాలి....**







నిజామాబాద్,అక్షిత ప్రతినిధి: ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశించారు. గురు వారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లో కలెక్టర్ అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ డివిజన్ల వారీగా అట్రాసిటీ కేసుల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.బాధితులకు సకాలంలో న్యాయం అందాలంటే కేసుల దర్యాప్తును పకడ్బందీగా నిర్వహించి, పూర్తి ఆధారాలు సేకరించాలని, ఎలాంటి జాప్యం లేకుండా చార్జ్‌షీట్లు దాఖలు చేయాలని సూచించారు. పోలీస్, రెవెన్యూ, సాంఘిక సంక్షేమ తదితర శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

**పరిహారంలో జాప్యం చేస్తే సహించం**

అట్రాసిటీ కేసుల బాధితులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన పరిహారం, ఇతర సహాయ సహకారాల్లో ఎలాంటి జాప్యం ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ బాధితులకు అవసరమైన సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**సివిల్ రైట్స్ డే పక్కాగా నిర్వహించాలి**

ప్రతి నెల సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని తప్పనిసరిగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. దళిత, గిరిజన వర్గాల ప్రజలకు వారి హక్కులపై అవగాహన కల్పించడంతో పాటు, వారి సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు అధికారులు చొరవ చూపాలన్నారు.

**అసైన్డ్ భూముల కబ్జాపై చర్యలు**

ఎస్సీ, ఎస్టీల జీవనాధారం కోసం ప్రభుత్వం కేటాయించిన అసైన్డ్ భూములను ఎవరైనా అక్రమంగా కబ్జా చేస్తే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. బాధితులకు భూభారతి చట్టం ద్వారా న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**సాంఘిక బహిష్కరణపై ఉక్కుపాదం**

గ్రామాల్లో సాంఘిక బహిష్కరణ వంటి ఘటనలు చోటుచేసుకుంటే వాటిని తీవ్రంగా పరిగణించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో అమలయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సమావేశంలో అదనపు డీసీపీ శుభం నగ్రాలే, జిల్లా రెవెన్యూ అధికారిణి గీత, జిల్లా సాంఘిక సంక్షేమ అభివృద్ధి అధికారిణి రజిత, నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ ఏసీపీలు ప్రకాష్, శ్రీనివాస్, వెంకటేశ్వర్ రెడ్డి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ భాస్కర్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మారిన రహదారి గుంతలను వెంటనే మరమ్మతు చేయాలి

**ఆర్అండ్‌బీ అధికారులను కోరిన సీపీఎం మండల కార్యదర్శి, గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం**



రామన్నపేట అక్షిత ప్రతినిధి: రామన్నపేట--పల్లెపాడు ప్రధాన రహదారిలో భాగమైన మునిపంపుల గ్రామ పరిధిలో రహదారి ప్రమాదకరంగా మారిందని, పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీఎం మండల కార్యదర్శి, మునిపంపుల గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం అన్నారు. రహదారిపై ఏర్పడిన గుంతలను వెంటనే మరమ్మతులు చేసి ప్రజల సమస్యను పరిష్కరించాలని ఆర్అండ్‌బీ అధికారులను కోరారు.సీపీఎం మునిపంపుల గ్రామ శాఖ ఆధ్వర్యంలో రహదారి సమస్యపై ఆర్అండ్‌బీ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు.అనంతరం బొడ్డుపల్లి వెంకటేశం మాట్లాడుతూ రామన్నపేట--పల్లెపాడు ప్రధాన రహదారి నిత్యం వందలాది వాహనాలు, ప్రజల రాకపోకలకు ఉపయోగపడుతుందని తెలిపారు. మునిపంపుల గ్రామంలో రహదారి పలుచోట్ల పూర్తిగా దెబ్బతిని పెద్ద గుంతలు ఏర్పడ్డాయని, వర్షాలు కురిసినప్పుడు గుంతల్లో నీరు నిలిచి ప్రమాదాలు జరిగే పరిస్థితి నెలకొందన్నారు. ప్రత్యేకంగా ద్విచక్ర వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాత్రి వేళల్లో గుంతలు కనిపించక ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందన్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని అధికారులు తక్షణమే స్పందించి గుంతలను పూడ్చడంతో పాటు రహదారికి శాశ్వత మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు.రహదారి మరమ్మతుల విషయంలో నిర్లక్ష్యం చేస్తే ప్రజలతో కలిసి సమస్య పరిష్కారం కోసం ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఎం నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటి సభ్యుడు తోలుపునూరి శ్రీనివాస్,శాఖ కార్యదర్శి తాళ్లపల్లి జితేందర్, నాయకులు మేడి ముకుంద, ఉంద్రాతి నర్సింహ,జోగుల శ్రీనివాస్,కుక్కడపు స్వామి, పొన్న ఉప్పలయ్య, ఉయ్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మాల కులం పేరుతో దొంగ సర్టిఫికెట్లు పొందిన వారిపై చర్యలు తీసుకోవాలి

**మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దాసరి శేఖర్ డిమాండ్...**



భద్రాచలం అక్షిత న్యూస్: భద్రాచలం పట్టణంలో మాల కులం కానీ కొందరు వ్యక్తులు మాల కులం పేరున దొంగ సర్టిఫికెట్లు పొందిన వారి కఠిన చర్యలు తీసుకోవాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దాసరి శేఖర్ డిమాండ్ చేశారు..

భద్రాచలం స్థానిక భూపతి రావు కాలనీ నందు మాల మహానాడు పట్టణ కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.. శుక్రవారం జరిగిన కార్యకర్తల సమావేశమునకు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి శేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.. భద్రాచలం పట్టణంలో కొందరు మాల సామాజిక వర్గం కానీ వ్యక్తులు దొంగ చాటుగా మాల కులస్తులుగా ధ్రువీకరణ పత్రాలు పొంది రిజర్వేషన్లు అనుభవిస్తున్నారని రెవిన్యూ శాఖ అధికారులు వారిని గుర్తించి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.. మాల కులస్తులకు న్యాయం చేయకపోతే త్వరలో తాసిల్దార్ కార్యాలయాన్ని మాలమహానాడు ఆధ్వర్యంలో ముట్టడి చేస్తామని హెచ్చరించారు.. మాల సామాజిక వర్గం పేరున వేరే కులానికి చెందిన వ్యక్తులు మాల కులస్తులుగా ధ్రువీకరణ పత్రాలు ఎలా పొందుతారని ఆయన ప్రశ్నించారు.. త్వరలోనే మాల కులస్తులు గా ధ్రువీకరణ పత్రాలు పొందిన వారి పేర్లను సైతం బయటపెడతామని చెప్పారు.. అధికారులు పూర్తిస్థాయి విచారణ జరిపించి మాలలకు న్యాయం చేయాలని దాసరి శేఖర్ కోరారు..

ఈ కార్యక్రమంలో చిట్టి బాబు పాపయ్య దేవరాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..